**డాక్టర్ దయానిధి పోయేడు.**

దయానిధి మరణం నగరం అంతా గగ్గోలు పుట్టించింది.


"దయానిధి పోవల్సినవాడు కాదు" అన్నారు కొందరు.

పోవల్సిన వాళ్ళుంటూ కొందరుంటారా?

అందరూ పోవల్సినవాళ్ళే! దయానిధీ పోవల్సినవాడే!

అయితే పోవల్సిన కాలానికి ముందే పోయాడు దయానిధి.

కొందరుపోయి ప్రపంచాన్ని సుఖపెడతారు. ప్రపంచం దయానిధిని పోగొట్టుకుని దుఃఖపడింది.



"ఆ బాబు డాక్టరు కాదు దేముడు. మమ్మల్ని దిక్కులేనోళ్ళని చేసి యెలిపోయాడు" అని వాపోయేరు పేద పేషంట్లు.

"ది కంట్రీ హేజ్ లాస్ట్ సిన్సియర్ సర్జన్" అని పోస్టుమన్‌గా ప్రశంసించేరు అతని పనితీరు ఎరిగిన పై అధికారులు.

"ఎంత మంచిపేరుంటే మాత్రం ఏం లాభం? సొమ్ము చేసుకో లేకపోయేడు. ఒక పైసా అయినా వెనకేయకుండా వెళ్ళిపోయేడు" అన్నారు డబ్బు మరిగిన తోటి డాక్టర్లు.

ఒక స్టేఫ్ నర్సు దయానిధి గురించి చెబుతూనే దుఃఖంతో ఊగిపోయింది.

"ఒకసారి ఎమర్జెన్సీవార్డుకి ఒక పేషంట్‌ని పంపించాడు. తీరా చూస్తే అతను చచ్చి వున్నాడు. ఏమిటి డాక్టర్ శవాన్ని పంపేరు అనడిగేను. నాకు తెల్సమ్మా! ఎక్కడో శ్రీకాకుళం నుంచి తన ముసలి తండ్రిని బాగుచేయించుకోవాలని ఇక్కడకు తీసుకొచ్చాడు ఆ అమాయకపు కొడుకు. హాస్పిటల్‌కు రాగానే గుటుక్కుమన్నాడా తండ్రి. ఈ రాత్రివేళ దిక్కులేని ఆ అమాయకుడు శవాన్ని పెట్టుకుని ఎక్కడ జాగారం చేస్తాడు చెప్పు? అందుకే అడ్మిట్ చేశాను. తెల్లారేక కావాలంటే శవాన్ని ఇచ్చేయండి. అక్కర్లేదంటే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి పంపించెయ్యండి, అన్నాడు. ఎంత గొప్ప మానవతావాది అని

గొళ్ళున ఏడ్చింది ఆసిస్టర్

అలా తలా ఒకరికి, తలా ఒక రీతిలో దర్శనమిచ్చి అదృశ్యమైపోయాడు దయానిధి.

తనకు మాత్రం ఎవరూ భర్తీచేయలేని వెల్తిని సృష్టించి మరీ వెళ్ళిపోయేడు దయానిధి.

అసలు దయానిధి పోయినట్టుగానే అన్పించటంలేదు డాక్టరు అచ్యుతానికి.

కేంటీన్‌లో కాఫీ తాగుతున్నట్టూ.

ఒకరి కేసులు ఒకరికి చెప్పుకుని చర్చించుకుంటున్నట్లు అన్పిస్తుంది.



ఒకోసారి అలవాటు ప్రకారం దయానిధి కోసం కేంటీన్లో ఎదురుచూస్తాడు అచ్యుతం

కాని

దయానిధిరాడు.

అప్పుడు—

డాక్టర్ దయానిధి పోయేడు.

ఎలా పోయేడు? ఎందుకు పోయేడు?

మొదటి ప్రశ్నకు కొంతవరకూ జవాబు దొరికింది డాక్టర్ అచ్యుతానికి.

రెండోదిమాత్రం బ్రహ్మముడిలా బిగుసుకుపోయింది.

పోస్టుమార్టమ్ రిపోర్టు వచ్చింది.

గుండెల్లోంచి తీసిన నెత్తురూ-

# ఎలిబీ

## కె.కె.మీనన్

మూత్ర సంచిలోంచి సేకరించిన మూత్రమూ పరీక్షించేరు. ఈ రెండిటిలోనూ సెకొనాల్ సోడియం కన్పించింది.

అంటే-

సెకొనాల్ సోడియం మాత్రలు మింగి వుండాలి.

అంటే-

ఆత్మహత్యన్నమాట!

ఆ నిర్ణయానికి రాడానికి కూడా తటపటాయించేడు అచ్యుతం.


ఎవరైనా...?

అసంభవం....దయానిధి అజాతశత్రువు

కాబట్టి—

అది ఆత్మహత్యే.

అయితే, అలా ఎందుకు చేసినట్టు?



అప్పుల వాళ్ళ బాధపడ్డేకనా?

అప్పులు చేసే అవసరం లేదు దయానిధికి. ఉన్నదాంతో తృప్తి పడటం నేర్చిన రుషి అతను.

భార్యతో పేచీయా?

ఉహుఁ...., కాదు....

దయానిధి కారుణ్యానికి ఎలా పెట్టిన పేరో, నిర్మల అలా రూపు కట్టిననైర్మల్యం.

భర్త కోసం ప్రాణాల్నయినా అర్పించ గల ప్రణయమూర్తి ఆమె.

ఆ రోజు-

"డాడీకి బాగోలేదు అంకుల్ మిమ్మల్ని వెంటనే రమ్మంది మమ్మీ" అని పిల్చి కెళ్లేడు దయానిధి కొడుకు రవి.

అతనిపక్క మూర్తీభవించిన శోకంలా కూర్చొని వుంది ఆ ఇల్లాలు.

తనను చూసి లేచి పక్కకుతప్పుకుంది.

"ఏమిటి నిధీ? ఏమయింది!" పక్కన కూర్చొని అడిగేడు అచ్యుత

"గుండె నొప్పి...తల తిరుగుతోంది." అన్నాడు నిధి నీరసంగా,

గుండెని పరీక్షించేడు. చాల నీరసంగా ఉంది. పల్స్ కూడా క్షణక్షణానికి క్షీణి స్తోంది. కాని, అది గుండెకు సంబంధించి మాత్రం కాదని అచ్యుతానికితెల్సు. అతను కార్డియాలజిస్టు.

వాంతి చేసుకుందుకు ప్రయత్నించేడు దయానిధి

అచ్యుతం అనుమానానికి ఇది మరో మెట్టు.

వెంటనే వైద్యం చేయకపోతే ప్రమాద మని గ్రహించేడు డాక్టర్ అచ్యుతం.

ముందు స్టమక్ వాష్ చేయాలి.

తర్వాత

ఫోర్స్‌డ్ ఆల్కహాలిక్ డ్యూరాసిస్ చేసి హేమూవ్ డయాలిసిస్ చేయాలి. అదీ పదిహేను ఇరవై నిముషాలలోపుగా అయితేనే ప్రయోజనం వుంటుంది.

"ఎంతసేపట్నుంచమ్మా?" అనడిగేడు నిర్మలని.

"గంటనుంచీ...." అంది మెల్లగా.

హాస్పిటలుకు తీసుకుపోయే ప్రయత్నంలోవుండగానే స్పృహతప్పింది దయానిధికి.

అక్కడికి తీసికెళ్ళిన మరోగంటలో మరణించేడు.

అవును—

దయానిధి మరణించేడు

(తన దృష్టిలో ఆత్మహత్య. లోకానికి తెల్సింది గుండె జబ్బు)

ఎందుకు?

ఆదే ప్రశ్న వేధిస్తోంది డాక్టర్ అచ్యుతాన్ని.

ఎదురుగా సోఫాలో ఒదిగి కూర్చున్నాడు రవి.

ఆ ఇంటికి వెళ్ళలేక—

తల్లినీ తండ్రినీ వేటగాడు కొట్టుకుపోతే గూటిలో ఏడుస్తూన్న దిక్కుమాలిన, ఎగరలేని ఒంటరి పక్షిపిల్లలా దిగులుగావున్నాడు రవి.

తండ్రిపోయిన బిడ్డ.

పోయింది మామూలుతండ్రికాదు. మహనీయుడయిన తండ్రి. క్షణమయినా కొడుకుని ఒదిలి వుండలేని తండ్రి.

పూవుని పచ్చని ఒడిలో భద్రంగా దాచుకునే పత్రంలాంటి తండ్రి.

ఆ తండ్రి లేడు

ఈ కొడుకు దిక్కులేనిపక్షిలా దీనంగా కూర్చొని ఉన్నాడు.

"ఇంటికి వెళ్తావా రవీ?" అడిగేడు అచ్యుతం.

వెళ్ళనన్నట్లు తల పంకించాడు.

"అమ్మ ఒంటరిగా వుంటుంది...

"ఉహుఁ...డాడీలేని ఆ ఇంట్లో ఉండలేను."

అవును-

ప్రేమతో జీవితాన్ని పునీతంచేసి పెంచిన డాడీ లేని ఇల్లు శూన్యమే...

కాని—

అమ్మ వుంది. నవమాసాలు మోసికన్న అమ్మవుంది.

తల్లిని కోల్పోయిన బిడ్డకంటే, తండ్రిని కోల్పోయిన బిడ్డే మెరుగంటారు.

అంటే-

తల్లి ప్రేమని మించింది లేదన్నమాట!

ఇక్కడ అందుకు పూర్తిగా భిన్నం. రవికి తల్లిదగ్గర అంతగా చనువు లేదు. ఆ తల్లికి కొడుకు మీద మమకారం లేదేమో అనిపిస్తుంటుంది అచ్యుతానికి. బహుశః తన ప్రేమనంతా భర్తమీదే కేంద్రీకరించి ఉండాలి.

"రవీ..."

"ఊ..."

"మమ్మీ దగ్గర కెళ్ళు బాబూ..."

మాట్లాళ్లేదు.

"మమ్మీ డాడీ ఎలా ఉండేవారో నీకు తెల్సుగదా? నువ్వే ఇలా ఉంటే మమ్మీ ఇంకా ఎంత బాధ పడాలి...నువ్వు దగ్గరుంటే ఆమెకు కాస్త మనశ్శాంతి"

బరువైన కళ్ళు పైకెత్తి అచ్యుతం ముఖంలోకి చూశాడు రవి.

"ఏమంటావు?"

"మీకు తెలీదు అంకుల్"

డాక్టర్ అచ్యుతం నిశ్చేష్టుడయ్యేడు.

ఏమిటి తనకు తెలీనిది?

దయానిధి చావు గురించా ?

ఆ చావు వెనుక చరిత్రా ?

"నీకు తెల్సినంతగా నాకు తెలీదనుకో అయినా ఇప్పుడు నువ్వు మమ్మీదగ్గర ఉండటం చాలా అవసరం..."

లేచాడు రవి.

అయిష్టంగానే లేచాడు.

ఆ అయిష్టత డా॥ అచ్యుతం ఉపదేశాల మీద విసుగ్గా?


ఇంటికి వెళ్ళటానికి వైముఖ్యతా?

ఆ వివరాలు అక్కర్లేదు అచ్యుతానికి. అతన్ని తల్లి దగ్గరకు చేర్చుటకు బాధ్యతగా భావించాడు.

తనే ఇంటిదగ్గర డ్రాప్ చేసి వచ్చాడు.

బాగా పొద్దు పోయింది.

ఇంట్లో అంతా సద్దుమణిగి నిద్దట్లోకి జారుకున్నారు.



ఒక ముఖ్యమైన కేసు గురించి స్టడీ చేస్తున్నాడు అచ్యుతం. అలా చదువుతూ ఎంత సేపైనా వుండిపోగలడాయన. మెదడు మొరాయించి నిద్ర కావాలని కోరితే తప్ప విశ్రమించడు. డ్యూటీపట్ల అతనికి ఉన్న "టైం సెన్స్" విశ్రాంతిపట్ల వుండదు.

అమెరికన్ మెడికల్ జర్నల్ పేజీలు తిప్పుతూ ఆవులించాడు.

రెండుసార్లు ఆవులించి, చిటికవేసి, ఇక విశ్రమించాల్సిన సమయం ఆసన్నమైందని గ్రహించి, లేపబోయాడు.

కాలింగ్‌బెల్ మోగింది.

"ఈ పేషెంట్లకు రాత్రిపగలూ ఉండదు" అనుకుంటూనే వెళ్ళి తలుపు తీశాడు,

ఎదురుగా దయానిధి ఇంటి పనిమనిషి.

"బా బు గా రూ, అ న్నా య ం జరిగి పోతంది" అంది రెండు చేతులూ జోడించి ఏడుస్తూ.

"ఏమైంది?"

"నిర్మలమ్మగారూ, దశరధర్ బాబూ కలిసి రవి బాబుని సంపేత్తన్నారు"

"దశరధం ఎవరు?"

"అదే బాబూ డాట్టరు గారింటికి ఒత్తా వుంటారు కంటాక్టరు బాబు"

"ఈ వేళప్పుడు అ త నెం దు కు ఒచ్చాడు?"


"ఏమో బాబూ, ఇంట్లోంచి రవిబాబు అరుపులు పెద్దగా ఇనిపిత్తే పరుగెత్తికెళ్లా. ఇద్దరూ కలిసి సితక బాదేత్తన్నారు. అలిస్యం జేత్తే సంపేత్తారు బాబూ...!" అంది ఆతృతగా.

ఇంతకాలంనించీ తన మనసులో బిగసుకుని వున్న చిక్కుముడి విడిపోయినట్టుగా అన్పించింది అచ్యుతానికి.

కట్టు గుడ్డల్తోనే దయానిధి ఇంటివైపు పరుగెత్తాడు.

*







## 50,000 రు. బహుమతులు గెలవండి.

(ఎంట్రీ ఫీజు లేదు)

మొదటి బహుమతి : కలర్ టి వి. లేదా 8,000 రూ నగదు.
రెండవ బహుమతి : మూడు స్పీడ్ మిక్సీ లేదా రెండు స్పీడ్‌మిక్సీలు సగంధరపై
మూడవ బహుమతి : నేషనల్ జపాన్ మోడల్ టు-ఇన్-వన్ రూ. 170/-లకు (మ్యూచువల్ బెనిఫిట్ స్కీముపై) కాగితంపై 9 గళ్ళనుగీసి 6 నుండి 14 వరకు అంకెలను ఒకసారే ఉపయోగిస్తూ ఎటుకూడినా మొత్తం 30 వచ్చేలా చూడాలి. విజేతలకు పోస్టేజీ, ప్యాకింగ్ మరియు డిపాజిట్ ఖర్చులు తరువాత తెలియజేయ బడతాయి. ఒక్క ఫామిలీనుండి ఒక్క ఎంట్రీ మాత్రమే. 15 రోజుల్లోగా ఇంగ్లీషులో రాయండి.

—జిల్లా న్యాయపరిధిలో—

మాదిరిమొత్తం: 27

| | | |
|---|---|---|
| 12 | 5 | 10 |
| 7 | 9 | 11 |
| 8 | 13 | 6 |

RACHNA ELECTRONICS (J.M.)
P. B. No. 6560, NEW DELHI-110027.

## 60 రోజుల ఉచిత వాడకం
## పండుగ ప్రత్యేకం—టేప్ రికార్డర్ ఉచితం

జెట్ నేషనల్ ఆల్‌వరల్డు టు-ఇన్-వన్ మోడల్-84 ట్రాన్సిష్టర్‌తో కలిపి పోస్టేజి, ప్యాకింగ్, సేల్స్‌టాక్స్ మరియు ఒక కాసెట్ ఉచితంగా కలిపి సెట్ రు. 175/- కే లభిస్తుంది. మీకు తృప్తి నివ్వని ఎడల త్రిప్పి పంపేయవచ్చు ఇంగ్లీషులో మాత్రమే క్రింది అడ్రసుకు పంపండి. అడ్వాన్సు అక్కరలేదు.



OLYMPIC TRADERS (Z)
P. B. No. 9425, DELHI-51